క్లుప్తంగా

బీజేపీ కరపత్రాల పంపిణీ



నందిపేట్ (ఆర్మూర్): నందిపేట్, డొంకేశ్వర్ మండలాలలో మంగళవారం బీజేపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలతో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు బారంపల్లి గంగాధర్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు యామాద్రి భాస్కర్, జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మంగళవారం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఫణీందర్ మంగళవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కార్యాలయంలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను, స్టాంపులను ఫణీందర్ పరిశీలించారు. అలాగే కార్యాలయం పరిధిలో రోజు ఎన్ని డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అవుతున్నాయనే విషయాలను సబ్ రిజిస్ట్రార్ ఆసిఫ్‌ను అడిగి ఆయన తెలుసుకున్నారు. బోధన్ సబ్ రిజిస్ట్రార్ రవికిరణ్, సీనియర్ అసిస్టెంట్ బారడ్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

బోధన్‌లో ఇంటింటికి టీడీపీ



బోధన్: పట్టణంలోని గంజ్ రోడ్డు, ఎల్‌బీఎస్ నగర్ కాలనీలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు పార్టీ ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. అలాగే పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. పార్టీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ గోపాల్‌రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సీహెచ్‌వీ హన్మంత్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్టూ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



బోధన్: పట్టణంలో మంగళవారం ఐఎఫ్‌టీయూ (అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య) 7వ జాతీయ మహాసభల వాల్‌పోస్టర్లను సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా కోశాధికారి దాల్‌మల్క పోశెట్టి మాట్లాడుతూ.. ఏపీ రాష్ట్రంలోని తిరుపతిలో ఈ నెల 16నుంచి 18వరకు మూడు రోజుల పాటు ఐఎఫ్‌టీయూ మహా సభలు జరుగనున్నాయని తెలిపారు. అన్నిరంగాల కార్మికులు మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు ఉమా, పద్మ, విజయ, లక్ష్మి, భూలక్ష్మిలు పాల్గొన్నారు.

ఆలయ భూమికి వేలం



బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లోని ఏకచక్రేశ్వర ఆలయానికి చెందిన 1ఎకరం 30గుంటల వ్యవసాయ భూమిని రెండేళ్ల సాగు కోసం మంగళవారం వేలం నిర్వహించినట్లు ఆలయ ఈవో రవీందర్ గుప్తా పేర్కొన్నారు. వేలంలో దశరత్ అనే వ్యక్తి అత్యధికంగా రూ. 39వేలు వేలంపాట పలికి భూమిని దక్కించుకున్నాడని పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ బీర్కూర్ శంకర్, జూనియర్ అసిస్టెంట్ రాములు, ఆలయ కమిటీ ప్రతినిధులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



భీమ్‌గల్: మండలంలోని పల్లికొండ గ్రామానికి చెందిన కర్రోల్ల సుమాన్ ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతిచెందాడు. దీంతో మృతుడి కుమార్తె పేరు మీద రూ.25 వేలను ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ బ్యాంక్‌లో డిపాజిట్ చేశారు. పత్రాలను సునీల్ యువసేన సభ్యులు మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు.

సామాజిక దార్శనికుడు పూలే



మగ్గిడి గ్రామంలో..



ఆర్మూర్‌లో పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

సాక్షి నెట్‌వర్క్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో మంగళవారం పలు రాజకీయ పార్టీలు, దళిత, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో పూలే విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. నేటి యువత పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. కులంపేరుతో అణిచివేతకు గురైన దళిత, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడన్నారు.



డొంకేశ్వర్ గ్రామంలో..



అంక్సాపూర్ గ్రామంలో..



మాక్లూర్ మండల కేంద్రంలో..



కోటగిరి మండల కేంద్రంలో..



కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో..



వర్ని మండలంలో..



ఖాజాపూర్ గ్రామంలో..



బాల్కొండ మండల కేంద్రంలో..



నవీపేట మండలకేంద్రంలో..



రెంజల్ మండల కేంద్రంలో..

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం

బాల్కొండ: ఆయిల్‌పామ్ పంట సాగు లాభదాయకమని బాల్కొండ ఉద్యానవన అధికారి రోహిత్ అన్నారు. మండలంలోని నాగాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగుచేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతులు వినియోగించుకోవాలన్నారు. ఆయిల్ పామ్ ఒక్క మొక్కకు రూ.193 ఖర్చు అయితే రైతుకు కేవలం రూ. 20కే ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆయిల్ పామ్ సాగులో అంతర్ పంట సాగు కోసం ప్రభుత్వం నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి రూ.4వేలు అందిస్తుందన్నారు. సర్పంచ్ పెంటు లింభన్న, ఎంపీటీసీ నారయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నాగాపూర్‌లో మాట్లాడుతున్న ఉద్యానవన అధికారి

సంక్షిప్తం

ప్రశాంతంగా ముగిసిన ఎస్సెస్సీ పరీక్షలు



వేల్పూర్: వేల్పూర్ మండలంలో ఎస్సెస్సీ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో వేల్పూర్, పడగల్, అంక్సాపూర్, పచ్చల నడ్కుడ, రామన్నపేట్ సెంటర్‌లలో 426 మంది విద్యార్థులు ఎస్సెస్సీ పరీక్షలు రాసారు.

బోధన్: పదో తరగతి వార్షిక పరీక్షలు మంగళవారం ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఆఖరి రోజు సోషల్ సబ్జెక్టు పరీక్షకు 2759 మంది విద్యార్థులకు గాను, 2751 మంది హాజరుకాగా, 8 మంది గైర్హాజరయ్యారని ఎంఈవో నాగ్‌నాథ్ తెలిపారు.

దళిత రత్న అవార్డు గ్రహీతకు సన్మానం



బోధన్‌టౌన్(బోధన్): దళిత జనోద్ధారకుడు బాబు జగ్జీవన్‌రాం 116 జయంతి సందర్భంగా ప్రకటించిన దళిత రత్న అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ నాయకుడు జేపీసీ శంకర్‌ను ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమేర్ ఘనంగా సన్మానించాడు. ఈ సందర్భంగా జాతి కోసం సేవలు అందించిన శంకర్ సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు ఇవ్వడం అభినందనీయం అని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవిందర్ యాదవ్, శివాలయం ఆలయ కమిటీ చైర్మెన్ బీర్కూర్ శంకర్, కౌన్సిలర్‌లు, టీఎమ్మార్పీఎనాయకులు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



భీమ్‌గల్: మండలంలోని బాబాపూర్, సిద్దపల్లి, బాబానగర్, దేవక్కపేట్, కుప్కల్, జాగిర్యాల్, మెంజోర గ్రామాల్లోని బాధిత కుటుంబాలకు మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, ఎంపీపీ ఆర్మూర్ మహేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య, రైతుబంధు మండల అధ్యక్షుడు శర్మనాయక్ పాల్గొన్నారు.

కుల సంఘ భవనాల నిర్మాణాకి భూమిపూజ



వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్‌లో గంగపుత్ర సంఘం, రజక సంఘం, వడ్డెర కుల సంఘం భవనాల నిర్మాణాలకు మంగళవారం ఎంపీపీ బీమా జమున, జెడ్పీటీసీ అల్లకుంట భారతి, సర్పంచ్ ఎడ్ల రాజేశ్వర్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఉప సర్పంచ్ రిక్క, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నాగదర్, మధుకర్, నాయకులు రాజేంధర్, రాకేష్ చంద్ర, మిట్టపల్లి మహిపాల్, రేగుల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

బోధన్‌టౌన్(బోధన్): సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు ముషీర్‌బాబా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చినా 12శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రేగుంట దేవేందర్ రూ. 50వేలు విరాళం అందజేశారు. అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బద్దం రాజశేఖర్‌రెడ్డి, బద్దం రాజేష్‌రెడ్డి, గణేష్ ఉన్నారు.

రంజాన్ తోఫా అందజేత



బోధన్: పట్టణంలోని తన గృహంలో మంగళవారం ఎమ్మెల్యే షకీల్, ఆయన సతీమణి అయేషా ఫాతిమా రంజాన్ తోఫాను ముస్లిం మహిళలకు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, పార్టీ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రుద్రూర్: మోస్రా మండలం చింతకుంట, గోవూర్ గ్రామాల్లో రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వ సరాఫరా చేసిన గిఫ్ట్ (తోఫా)లను మంగళవారం లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. తహసీల్దార్ సాయిలు, బీఆర్ఎస్ బాన్సువాడ సెగ్మెంట్ ఇన్‌చార్జి సురేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు విమలలింగయ్య, నరేందర్‌రెడ్డి, భూమయ్య, జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, కత్తి శంకర్ పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్‌లో 'ఆరోగ్య మహిళ'



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంగళవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆరోగ్య మహిళ' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 147మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ అయేషా తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారికి ఉచితంగా మందులు, రక్త పరీక్షలు నిర్వహించామన్నారు. డాక్టర్ మానస, సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాల ప్రారంభం



రెంజల్(బోధన్): మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో మంగళవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఎంపీపీ లోలపు రజని, ఎంపీడీవో శంకర్, సర్పంచ్ వెల్మల సునీత ప్రారంభించారు. ఎంపీటీసీ లక్ష్మీ, రైతు సమన్వయ సమితీ జిల్లా డైరెక్టర్ మౌలానా, మాజీ ఎంపీటీసీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ: మండలంలోని ఇత్వార్‌పేట్‌లో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ సాయమ్మ ప్రారంభించారు. ఉప సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు లింగాగౌడ్, దాసరి వెంకటేశ్, ఎంపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





అక్బర్‌నగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు.. వర్ని మండలంలో..

రుద్రూర్: మండలంలోని అక్బర్‌నగర్ గ్రామంలో రుద్రూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జెడ్పీటీసీ నరోజి గంగారాం ప్రారంభించారు. సర్పంచ్ గంగామణిప్రసాద్, విండో చైర్మెన్ సంజీవరెడ్డి, డైరక్టర్లు కర్క అశోక్, సుభాని తదితరులు పాల్గొన్నారు. మోస్రా, చందూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బాన్సువాడ సెగ్మెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి, తహసీల్దార్ సాయిలు తదితరులు ప్రారంభించారు.

పోతంగల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ శంకర్ పటేల్, వైస్ ఎంపీపీ గంగాధర్ పటేల్, సర్పంచ్ ఏజాజ్ ఖాన్ తదితరులు ప్రారంభించారు.

వర్ని: మండలంలోని జాకోర జలాల్పూర్, హమ్నాపూర్ గ్రామాల్లో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గం ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. సహకార సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, సర్పంచ్ అనిత వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

భయాందోళనలో గౌడ్స్ కాలనీవాసులు

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని గౌడ్స్ కాలనీలో దొంగల బీభత్సంతో కాలనీవాసులు భయాందోళనకు గురువుతున్నారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లినా, రాత్రి వేళలో ఇంటి తలుపులు పెట్టి పడుకున్నా వారికి భయాందోళన మాత్రం తప్పడం లేదు. కాలనీలో గడిచిన నెలరోజుల్లో 10దొంగతనాలు జరిగాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు, ఎవరి ఇంట్లో దొంగలు పడుతారో అని కాలనీ వాసులు నిద్రపోకుండా ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. చోరీలపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు విచారణ చేసి వెళ్లిపోతున్నారన్నారు. పోలీస్ పెట్రోలింగ్ చేయాలని కోరినా వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.



గౌడ్స్ కాలనీలోని సీసీ ఫుటేజీలో రికార్డయిన దుండగుడి దృశ్యం

కాలనీలో పలు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా దొంగల బెడద తప్పడం లేదు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి రాత్రి వేళలో పెట్రోలింగ్ ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందని కాలనీవాసులు కోరుతున్నారు.

ఘనంగా ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని శాస్త్రీనగర్‌లో మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కిసాన్ సభ(ఏఐకెఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ ఏఐకేఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతు కుటుంబాలను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు రైతులను పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. నాయకులు వెంకటి, రాజన్న, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నవీపేట మండలంలో..

నవీపేట: మండల కేంద్రంలో ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవేందర్‌సింగ్ జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. 1935లో రైతుల సమస్యల పరిష్కారానికి రైతు సంఘం నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు. నాయకులు రాంసింగ్, కిషన్, మంత గంగాధర్, గోవింద్ పాల్గొన్నారు.



ఏఐకేఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

జానకంపేట్ బస్టాండ్‌లోకి బస్సులు పునఃప్రారంభం

ఎడపల్లి (బోధన్): మండలంలోని జానకంపేట్‌లో ఆర్టీసీ బస్టాండ్‌లోకి మంగళవారం బస్సులు పునః ప్రారంభమయ్యాయి. గ్రామంలో బస్టాండ్ కోసం గతంలో గ్రామస్తులు మూడెకరాల భూమిని అందించగా.. అక్టోబర్13, 1988లో బస్టాండ్‌ను నిర్మించారు. అప్పటినుంచి బస్టాండ్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడింది. కానీ ఇటీవల కాలంలో బస్టాండ్‌లోకి బస్సులు రావడం లేదు. ప్రయాణికులు బస్సుల కోసం రోడ్డు మీదనే వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వార్డు మెంబర్ మిద్దె స్వరూప, గ్రామ పెద్దలు బండారు లక్ష్మణ్, జక్కం బాల్ లింగం, బిల్ల సాయిలు, సాయిలు జానకంపేట్ బస్టాండ్‌లోకి బస్సులు యథావిధిగా రావాలని, బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలని కోరుతూ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌కు, ఎమ్మెల్యే షకీల్‌కు, ఆర్టీసీ ఆర్ఎం ఉషాదేవి సహా పలువురికి గ్రామస్తులు వినతిపత్రాలు అందజేశారు. దీంతో వారు స్పందించడంతో బస్టాండ్‌లోకి బస్సులు వస్తున్నాయి. బస్టాండ్‌ను ఆర్ఎం ఉషాదేవి, డిపో–2 మేనేజర్ వెంకటేశం, జానకంపేట్ కంట్రోలర్ ముత్తన్న సందర్శించారు.



బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఆర్టీసీ అధికారులు

ఘనంగా శివగంగాభవాని కల్యాణోత్సవం



హాసాకొత్తూర్‌లో శివగంగా భవాని కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ఆధ్యాత్మికం..

కమ్మర్‌పల్లి: మండలంలోని హాసాకొత్తూర్‌లో మంగళవారం శివగంగమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శివగంగాభవాని కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవతా మూర్తులకు నిత్యవిధి, అలంకరణ, మూలమంత్ర హోమాలు, ఎదుర్కోలు, బోనాల సమర్పణ, మహాపూర్ణాహుతి వంటి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. బషీరాబాద్ కాడి చెరువు గంగమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు.